క్లుప్తంగా

ఏలూరు వన్‌స్టాప్ సెంటర్ పరిశీలన



వన్‌స్టాప్ సెంటరులో రికార్డులు పరిశీలిస్తున్న రత్న ప్రసాద్

ఏలూరు టౌన్ : ఏలూరు జీజీహెచ్ ప్రాంగణంలోని వన్‌స్టాప్ సెంటర్‌ను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్ ఆధ్వర్యంలో కార్యదర్శి రత్నప్రసాద్ వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. వన్‌స్టాప్ సెంటర్ పనితీరు, రికార్డుల నిర్వహణ, కక్షిదారులకు కౌన్సెలింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. బాధితులకు న్యాయం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వన్‌స్టాప్ సెంటర్ నిర్వాహకులు నిర్మల, సిబ్బంది ఉన్నారు.

ఓటర్ల జాబితాలపై అవగాహన

భీమడోలు: దోషరహిత ఓటర్ల జాబితాలను సిద్ధం చేయడమే తమ లక్ష్యమని ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఏలూరు ఆర్డీఓ ఎన్ఎస్‌కే ఖాజావలి అన్నారు. భీమడోలు తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీలతో బుధవారం ఓటర్ల జాబితాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమడోలు తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. ఖాజావలి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పారదర్శక ఓటర్ల జాబితాలను సిద్ధం చేసేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. గతేడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో 10 వేల నుంచి 16 వేల వరకు ఓటర్ల నమోదు, సవరణలు తదితర ఆర్జీలు అందాయని, వాటిలో 693 ఆర్జీలు మినహా మిగిలిన వాటిన్నింటిని పరిష్కరించామన్నారు. జనవరి 22న తుది జాబితాలను ప్రచురిస్తామని పేర్కొన్నారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే తమ బాధ్యత అన్నారు. జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు ప్రతి వారం నియోజవర్గ స్థాయిలో మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. ఒకే ఫోటోలు, వివరాలను కలిగిన వాటిపై పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం తహసీల్దార్లు ఏవీ రమణారావు, సాయిరాజు, లక్ష్మీలు, నియోజకవర్గ ఎన్నికల డీటీ ఎస్.పోతురాజులు, రాజకీయ నాయకులు తుమ్మగుంట భవానీ రంగ, రామకుర్తి నాగేశ్వరరావు, పాము మాన్‌సింగ్, ఆర్.శ్రీనివాసరావు, ఉండవల్లి బాలానందం, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పైడిచింతపాడులో ప్రజా ఆశీర్వాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



పైడిచింతపాడులో కొత్త పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు, ఎమ్మెల్సీ వెంకటరమణ

ప్రజా సంక్షేమమే జగన్ ధ్యేయం

- ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి
- కొల్లేరు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభం

ఏలూరు రూరల్: పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం ఏలూరు రూరల్ మండలం పైడిచింతపాడులో ఆయన ఎమ్మెల్సీ వెంకటరమణతో కలిసి ప్రజా ఆశీర్వాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, సచివాలయ పాలన, సంక్షేమం, ఇళ్ల స్థలాల మంజూరుతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. నాడు - నేడు, ఫీజురీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలతో పేద పిల్లలను విద్యావంతులను చేస్తున్నారని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారని, పేదలకు ఖరీదైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికీ రూ.10 లక్షల విలువ చేసే ఇంటి స్థలం, రుణం అందించారని చెప్పారు. అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించి దేశంలో గొప్ప



సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొఠారు, ఎమ్మెల్సీ వెంకటరమణ



ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పేరు గడించారని సంతోషం వ్యక్తం చేశారు.

రూ.కోటితో అభివృద్ధి పనులు ప్రారంభం

యాత్రలో భాగంగా పైడిచింతపాడులో నాడు నేడు నిధులు రూ.15 లక్షలతో చేపట్టిన స్కూల్ అభివృద్ధి పనులు, రూ.25 లక్షలతో పూర్తి చేసిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అక్కడ నుంచి ప్రత్తికోళ్ల లంకలకు పాదయాత్రగా వెళ్లారు. అక్కడ రూ.35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కొత్త పింఛన్ రూ.3 వేలు లబ్ధిదారులకు అందించారు. సర్పంచ్ ముంగర తిమోతీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కొఠారు రామచంద్రరావు, జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, వైస్ చైర్మన్ విజయబాబు, ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ మండల సరస్వతి, తేరా ఆనంద్, జయమంగళ రామారావు, పెద్దలు మోరు వరదయ్య, కొండలరావు, మోరు సుబ్బారావు, ప్రభాకర్‌రావుతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, కొల్లేరు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మహనీయురాలు సావిత్రిబాయి ఫూలే

ఫూలే దంపతుల విగ్రహాల వద్ద ఘన నివాళి

ఏలూరు (టూటౌన్): ఆధునిక భారత తొలి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి, రచయిత, సామాజిక ఉద్యమ నాయకురాలు సావిత్రిబాయి ఫూలే 193వ జయంతి కార్యక్రమం వివిధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ సెంటర్‌లోని ఫూలే దంపతుల విగ్రహాల వద్ద ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మెండెం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి ఫూలే ఆరోజుల్లో అనేక ఆటుపోట్లకు ఎదురొడ్డి తోటి మహిళలకు తన ఇంటినే పాఠశాలగా మార్చి విద్యాబుద్ధులు నేర్పిన మహనీయురాలని సంతోష్ కుమార్ గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు కనికెళ్లి మురళీకృష్ణ, కె.రవిప్రసాద్, కె.ఏసురాజు, నాగేశ్వరరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

- బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జెడ్పీ సెంటర్‌లోని ఫూలే దంపతుల విగ్రహాల వద్ద నివాళులర్పించారు. వీరిలో ఏపీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఆర్ విఠల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పామర్తి ఏసురాజు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఆంజనేయులు, ఏపీ దళిత మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొరబండి బాబూరావు, నాగేంద్ర, పిచ్చుక ఆదిశేషు, కె.కన్నబాబు, తదితరులు ఉన్నారు.
- పవరుపేటలోని బీసీ కులాల హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడారు. ప్రజాశక్తి బుక్ హౌస్ నిర్వాహకురాలు హరిప్రియ, బీసీ సంఘాల నాయకులు ప్రత్తిపాటి రామకృష్ణ, చందనాడ నందీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జూట్ మిల్లు సెంటర్‌లోని ఫూలే దంపతుల విగ్రహాలకు రాష్ట్ర కన్వీనర్ లంకా వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



జెడ్పీ సెంటర్‌లో ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం నాయకుల నివాళి



జూట్ మిల్లు సెంటర్‌లో ఫూలేకు పూలమాల వేస్తున్న వెంకటేశ్వర్లు



జెడ్పీ సెంటర్‌లో ఫూలే విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు



మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న నారా శేషు

బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా అభివృద్ధి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఒక కుటుంబ అభివృద్ధికి, తద్వారా ఒక సమాజ అభివృద్ధికి బాలికా విద్యే ప్రధాన కారణమౌతుందని వ్యాపారవేత్త నారా శేషు అన్నారు. బుధవారం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా స్థానిక హోటల్ ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 100 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. బాలికా విద్యను అప్పట్లోనే సావిత్రిబాయి ఫూలే ప్రోత్సహించిన కారణంగా నేడు ఇంతమంది మహిళలు ఉపాధ్యాయినిలుగా విద్యార్థులకు దిశానిర్దేశం చేయగలిగే స్థాయికి చేరుకున్నారని శేషు వివరించారు.

టార్పాలిన్ల పంపిణీ



యానాదులకు టార్పాలిన్లు అందజేస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): స్థానిక ఇందిరమ్మ కాలనీలోని యానాదుల కుటుంబాలకు టార్పాలిన్లను దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. గత నెలలో మించాంగ్ తుపాను వల్ల ఇళ్లు తడిచి పాడైపోయిన 10 కుటుంబాలకు స్థానిక కార్పొరేటర్ ఇనపనూరి జగదీష్‌బాబు చేతుల మీదుగా టార్పాలిన్లను అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్ బాబు మాట్లాడుతూ నిరుపేదలైన ఎస్టీలకు గత కొంతకాలంగా అనేక సేవా కార్యక్రమాలు డీబీఆర్‌సీ చేయడం అభినందనీయమన్నారు. డీబీఆర్‌సీ సిటీ కోఆర్డినేటర్ బలే సురేష్ మాట్లాడుతూ తమ సంస్థ యానాదుల కాలనీని దత్తత తీసుకున్నట్టు చెప్పారు. కాలనీ వాసులకు ఆధార్ కార్డులు, పిల్లల స్కూలు ఎన్రోల్మెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. అనంతరం చదువుల తల్లి సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మానవత సంస్థ అధ్యక్షులు ఎం.అజయ్ బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి ఫూలే సేవలను గుర్తుచేశాఉ. కార్యక్రమంలో స్థానిక సచివాల సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	32	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	24	చిక్కుడు కాయలు	68
వంకాయలు (కాంతులు)	34	బీన్స్‌చిక్కుడు	80
వంకాయలు (తెలుపు)	--	చామదుంపలు	56
బెండకాయలు	54	ములక్కాడలు	10-15
పచ్చిమిర్చి	40	కంద	56
కాకర కాయలు	60	బీట్‌రూట్	40
బీరకాయలు	50	కీర దోస	30
బీరకాయలు (పందిరి)	68	ఫ్రెంచ్‌బీన్స్	70
క్యాబేజీ	24	అల్లం	120
క్యారెట్	44-54	కొత్తిమీర (కట్ట)	16
దొండకాయలు	40	పాలకూర	12
బంగాళదుంపలు	26	చుక్కకూర	12
ఉల్లిపాయలు	25-30	తోటకూర	12
గోరుచిక్కుడు	52	గోంగూర	08
దోసకాయలు	34-40	పుదీనా	05
ఆనబకాయ (1)	40	క్యాప్సికమ్	92
పొట్లకాయ(1)	20-25	చిలకదదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	29
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	37
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	44
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	18
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	22
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	25
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	27
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	26
ద్వారకాతిరుమల -ఏలూరు- బీహెచ్‌ఈఎల్	22.15	4822	21
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	37
ఏలూరు -తిరుపతి	16.00	4830	27

సందేశాత్మకంగా నాటకాలు



బంధం నాటికలో ఒక సన్నివేశం



సుబ్బరాయ శర్మను సత్కరిస్తున్న గరికపాటి కాళిదాసు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన గరికపాటి ఆర్ట్స్ థియేటర్, హైదరాబాద్‌కు చెందిన మహతి క్రియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో నిర్వహిస్తోన్న సాంఘిక నాటకోత్సవాలు సందేశాత్మకంగా సాగుతున్నాయి. వృద్ధాప్యం మరో బాల్యం వంటిదని, ఆ వయస్సులో భార్యాభర్తలు కలిసి నడవాలని, వినాశకర ధోరణులకు వెళితే సంసారంలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయనే అంశాలను సృజిస్తూ బంధాలు, బాంధవ్యాల విలువలు చాటిచెప్పేలా విజయవాడకు చెందిన మైత్రి కళానిలయం ఆధ్వర్యంలో మాడుగుల రామకృష్ణ మూలకథను జీవీ పురుషోత్తం దర్శకత్వంలో నటీ నటులు అద్భుతంగా ప్రదర్శించారు. కొవ్వూరుకు చెందిన పండు క్రియేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో గోళ్లపాటి నాగేశ్వరరావు మూలకథకు బి.నాగేశ్వరరావు దర్శకత్వంలో నాటకమా నమస్తే అనే నాటికను రంగస్థల కళాకారుల ఔన్నత్యాన్ని చాటిచెబుతూ జీవితంలో కూడా ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో నాటకాలు ఆడాల్సిందేననే సందేశాన్ని మిళితం చేసి ఆద్యంతం హృద్యంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా గరికపాటి ఆర్ట్స్ డైరెక్టర్ గరికపాటి కాళిదాసు ఆధ్వర్యంలో కళాకారులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ సినీ, టీవీ, రంగస్థల కళాకారుడు ఉప్పులూరి సుబ్బరాయ శర్మను సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

అలరించిన హరికథ, పౌరాణిక నాటకలు



శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ప్రదర్శించిన సంగీత, పౌరాణిక నాటక, హరికథ కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. సాయంత్రం గజవెల్లి జోగారావు బృందం శ్రీరామ చరిత మానస గానం భక్తులను అలరించింది. ముదపాక బాలసుందరం భాగవతార్ విరాట పర్వం అంశంపై చేసిన హరికథా కాలక్షేపం ఆకట్టుకుంది. రాత్రి పెరికిగూడెం శ్రీ శ్యామలాంబ కళానికేతన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటకాన్ని నటీనటులు రక్తి కట్టించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన నిర్వహించి అనంతరం విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఉదయం 10 గంటలకు స్వామి నిత్య కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, ట్రస్టుబోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, ట్రస్టీలు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసి రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.